అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 29 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

# సమసమాజ స్వాప్నికుడు జాషువా



గుర్రం జాషువా శత జయంతి వేడుకల్లో పాల్గొన్న కవులు, ఇతర ముఖ్యులు



జాషువా విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, తదితర ముఖ్యులు

**అనంతపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో**

మహాకవి గుర్రం జాషువా తన సాహిత్యం ద్వారా సమాజంలో మార్పు రావాలని కోరుకున్న అభ్యుదయ కవి. సమ సమాజం కోసం తపించి కుల మతాలు లేని ఆధునిక సమాజం ఆవిర్భవించాలని కలలుగన్న గొప్ప స్వాప్నికుడు జాషువా అని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కొనియాడారు. గుర్రం జాషువా సాహిత్య పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన జాషువా 129వ జయంతి సందర్భంగా స్థానిక ఆర్ట్స్ కళాశాల ప్రదాన గేటుకు ఎ దురుగా ఉన్న మహాకవి గుర్రం జాషువా విగ్రహానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై జాషువా విగ్రహానికి పుష్ప మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ జాషువా సాహిత్యంలో ప్రతిఘటన, ఆర్తి నిజాయితీ జాషువా కవిత్వంలో ప్రధానంగా కనిపిస్తాయి అన్నారు. వేదనాభరిత జీవిత అనుభవంతో మానవ జీవితాన్ని తనదైన ప్రత్యేక మార్గంలో ఆవిష్కరించిన మహాకవి జాషువా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి తిప్పేస్వామి, పెద్దన్నగౌడ్, ఇంజినీర్ సుధాకర్‌బాబు, ఆచార్య జి.బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ నానీల నాగేంద్ర, హెచ్.నాగలింగయ్య, ఎస్సీ, ఎస్టీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, డాక్టర్ అంకె రామలింగయ్య, డాక్టర్ అంకె శ్రీనివాస్, డాక్టర్ అంకె మదన్‌మోహన్, పూజారి ఈరన్న, సాకే భాస్కర్ గద్దల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. అనంతరం కామర్స్ సెమినార్ హాల్‌లో నిర్వహించిన జాషువా సాహితీ సదస్సుకు ఆచార్య జి.బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించగా, జాషువా సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి హెచ్ నాగ లింగయ్య, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నానీల నాగేంద్ర లలిత కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ గాజుల వెంకటసుబ్బయ్య, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆశావారి శశాంకమౌళి, డాక్టర్ అంకె శ్రీనివాస్, డాక్టర్ అంకె రామలింగయ్య తదితరులు ప్రసంగిస్తూ.. జాషువా సమకాలిన కవి అని, కాలముతోపాటు నిలబడిన మహాకవి అని, జాషువా సాహిత్యంలో జాతీయ అభిమానం, సంస్కరణ అభిలాష స్పష్టంగా కనిపిస్తాయి అన్నారు. తెలుగు వారి గుండెచప్పుడు జాషువా ఎల్లలు లేని కవి అని ఆయన సాహిత్యాన్ని కొనియాడారు. అనంతరం జాషువా సాహిత్యం జీవితం అనే అంశంపై నిర్వహించిన వక్తృవ్వ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అతిథుల చేత ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టివి రెడ్డి, డాక్టర్ గిరిధర్ ప్రసాద్ రాయల్, రియాజుద్దీన్, డాక్టర్ జూటూరు షరీఫ్, ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు తదితరులు హాజరై సభను విజయవంతం చేశారు.

# ధర్మవరంలో రచ్చ రచ్చ

- టిడిపి, బిజెపి మధ్య భగ్గుమన్న విభేదాలు
- మల్లికార్జున వద్దంటున్న టిడిపినేత పరిటాల శ్రీరామ్
- కమిషనర్ మల్లికార్జునకు మద్దతుగా మంత్రి సత్యకుమార్



మంత్రి సత్యకుమార్ యాదవ్



పరిటాల శ్రీరామ్



నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు సర్దిచెబుతున్న పోలీసులు



**ధర్మవరం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

బిజెపి అగ్రనేత, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం శాసనసభ నియోజకవర్గంలో టిడిపి, బిజెపి మద్దతు దారుల మధ్య అగ్గి రాసుకుంది. ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున విధులు నిర్వహించ వద్దని టిడిపి నేత పరిటాల శ్రీరామ్, ఆయన మద్దతు దారులు పట్టుబడుతుంటే ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున ఉండాలని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ గట్టిగా పట్టుబడుతుండడం వివాదంగా మారింది. రెండు వర్గాలు పంతానికి పోవడంతో పరిస్థితి విషమిస్తోంది. శనివారం మంత్రి కాన్వాయిని అడ్డుకునేందుకు టిడిపి వర్గీయులు యత్నించారు. అంటే పరిస్థితిఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. వివరాల్లోకి వెళ్తే.. శనివారం ఆసక్తికర సంఘటన చోటు చేసుకున్నాయి. ధర్మవరం మ ఉన్సిపల్ కమిషనర్ మల్లికార్జునను వెంటనే మార్చాలంటు మంత్రి సత్యకుమార్‌కాన్వాయ్‌ని టిడిపిశ్రేణులు అడ్డుకున్నారు. టిడిపి, బిజెపి శ్రేణుల మధ్య వాగ్వాదం తోపులాట ఇరువర్గాలకు సర్ది చెప్పేందుకు పోలీసులు ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది. కమిషనర్‌ను మార్చేంత వరకు ఆందోళన విరమించేది లేదంటూ టిడిపి శ్రేణులు అంటున్నారు. అందోళన కారులను సైడ్ చేసి మంత్రి సత్యకుమార్ కాన్వాయర్ పోలీసులు ముందుకు పంపించాల్సి వచ్చింది. కమిషనర్ మల్లికార్జున గోబ్యాక్.. గోబ్యాక్ కమిషనర్ డౌన్‌డౌన్ అంటు టిడిపి శ్రేణులు నినాదాలు చేశారు. ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా ప్రస్తుతం కొత్తగా మల్లికార్జున రావడంతో టిడిపి బిజెపి నేతల మధ్య వివాదం నెలకొంది. కమిషనర్ మల్లికార్జున గత వైసీపీ ప్రభుత్వంలో (2021 నుంచి 2023) వరకు ధర్మవరంలో కమిషనర్‌గా పని చేసినారు. ఆ సమయంలో టిడిపి వారిని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ చెబుతున్నారు. మున్సిపల్ స్థలాలను కమిషనర్ మల్లికార్జున అక్రమంగా వైసీపీ నాయకులకు అప్పనంగా కట్టబెట్టాడు అని అలాంటి వారిని మళ్లీ కమిషనర్‌గా ఎలా వేస్తారు పరిటాల శ్రీరామ్ ప్రశ్నిస్తున్నారు. వెంటనే కమిషనర్ మల్లికార్జున ధర్మవరం నుంచి వెళ్లిపోవాలి లేకపోతే కాలర్ పట్టుకొని బకటికి ఈడ్చేస్తామని టిడిపి నేత పరిటాల శ్రీరామ్ హెచ్చరిస్తున్నారు. అవగాహన లేకుండా వైసిపికి వత్తాసు పలికిన కమిషనర్‌ని మళ్లీ ఎలా నియమిస్తారు అని శ్రీరామ్ ప్రశ్నిస్తున్నారు.

**మల్లికార్జున సమర్థవంతమైన నాయకుడు అంటున్న మంత్రి సత్యకుమార్**

మున్సిపల్ కమిషనర్ వివాదంపై మంత్రి సత్యకుమార్ శనివారం విలేకరులకు వివరించారు. సమర్థవంతమైన అధికారి కాబట్టే కమిషనర్ మల్లికార్జునను నియమించాం.. ఆయన గతంలో ఏదో చేశాడని చెబుతున్నారు. సరైన కారణాలు చూపలేదు అని మంత్రి సత్యకుమార్ వెళ్లడించారు. కమిషనర్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నట్టు కనిపిస్తోంది. అధికారిని అధికారిగా మాత్రమే చూడాలి అని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. ఏ ఎమ్మెల్యే ఉంటే వారికి కొద్దోగొప్పో అనుకూలంగా చేస్తారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కొత్త అధికారుల్ని సృష్టించలేం కదా అని మంత్రి సత్యకుమార్ వివరించారు. గత ప్రభుత్వంలో ఆయన తప్పిదాలు ఉంటే చర్యలు తీసుకుంటామని, నాకు ధర్మవరం స్వచ్ఛతగా ఉండాలనేది లక్ష్యం, ఇండుదకు నేను అధికారుల మీదనే ఆధారపడాలి కదా అని మంత్రి సత్యకుమార్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

# ప్రధానమంత్రి నరేంద్రమోదీ బాటలో మంత్రి సత్యకుమార్ యాదవ్

- పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి వారి సేవలను స్మరించుకున్న వైనం



పారిశుద్ధ్య కార్మికుల కాళ్లను శుభ్రం చేస్తున్న మంత్రి సత్యకుమార్



దుస్తులను కార్మికులకు అందజేస్తున్న మంత్రి

**ధర్మవరం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

స్వచ్ఛభారత్ నిర్మాణానికి పారిశుద్ధ్య కార్మికులే స్ఫూర్తి ప్రదాతలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందని జెఆర్.సిల్క్స్ అధినేత జింక రామాంజినేయులు దుస్తులు మంత్రికి అందజేయగా వాటిని ఎన్‌డిఎ కార్యాలయంలో శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. మీరు ప్రతిరోజు సమాజానికి అందించే సేవలు ఎంతో కీలకమైనవన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్లు కేశవా, పార్థ, సంసన్, బిజెపి నాయకులు జింక రామాంజినేయులు, దోలా రాజారెడ్డి, డి.చర్లపల్లి నారాయణస్వామి, జింకా చంద్ర, గొట్లూరు చంద్ర సాకే ఓబులేసు, కోటి బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థం కోసం దేవున్ని వాడిన చంద్రబాబు

- మత కల్లోలాలు సృష్టించే ప్రయత్నం స్వామి ఆగ్రహం ప్రజలపై పడకూడదనే పూజలు - అనంత వెంకటరామిరెడ్డి



దేవాలయంలో పజలు నిర్వహిస్తున్న అనంత

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

తన స్వార్థం కోసం, తన రాజకీయం కోసం కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ప్రసాదంపై చంద్రబాబు నాయుడు వివాదాన్ని సృష్టించారని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. తిరుమల లడ్డు విశిష్టత, తిరుమల పవిత్రతను కూటమి నేతలు భంగం కలిగించారని చంద్రబాబునాయుడు చేసిన పాపానికి ప్రక్షాళన చేయడంతోపాటు స్వామి ఆగ్రహం రాష్ట్రప్రజలపై ఉండకూడదన్న సంకల్పంతో వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు చేపట్టారు. అందులో భాగగా ఆర్‌ఎఫ్ రోడ్డు వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహజంచిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీంతోపాటు పలువురు సీనియర్‌నేతలు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా ఆద్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు తన స్వార్థం కోసం మత విద్వేశాలు రెచ్చగొట్టేలా వ్యవహరి స్తున్నారని విమర్శించారు. తిరుమల ప్రసాదంలో ఎలాంటి అపచారం జరగనప్పటికీ నెయ్యిలో ఆవుకొవ్వుల నమూనాలు ఉన్నా యంటూ భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా వ్యవహ రించారని విమర్శిం చారు. అంతే కాకుండా గతంలో దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో, బ్రహ్మోత్సవాల సమయంలో వెంకటేశ్వరస్వామికి పలు మార్లు పట్టు వస్త్రాలు సమర్పించారన్నారు. అయినప్పటికీ మత విద్వేశాలు రెచ్చగొట్టేలా డిక్లరేషన్ వివాదాన్ని ఉద్దేశ పూర్వకంగా చంద్రబాబు నాయుడు తెరపైకి తీసుకొచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వంద రోజులపాలనలోనే అన్ని విధాలా వైఫల్యంచెందిందని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుండటంతో ప్రజల దృష్టిని మల్లించేందుకు తిరుమల వివాదాన్ని చంద్రబాబు తెరపైకి తీసుకొచ్చారని విమర్శించారు. చంద్రబాబు చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలంతా తిప్పి కొట్టాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇప్పటికైనా చంద్రబాబు దిగజారుడు రాజకీయాలు మానుకోవాల న్నారు. కార్యక్రమంలో పలువురు కార్పోరేటర్లు, అను బంధ సంఘాల నేతలు పెద్దఎత్తున పార్టీ నేతలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

పేదల సొంతింటి కలను తప్పక నెరవేరుస్తామని పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో నిర్మించిన ప్రభుత్వ ఎన్‌టిఆర్ గృహ కాలనీని మాజీ మం త్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే సందర్శించి అక్కడ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటనరాయణ అధ్యక్షతన నిర్వహించి మన ఇల్లు -మన గౌరవం అనే కార్యక్రమంలో గృహ నిర్మాణ లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన అవగాహణ సదస్సు వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం ఏ ఒక్క గృహాన్ని పూర్తీ చేసిందిలేదని, రూ.1.80 లక్షల తక్కువ మొత్తంతో పట్టణంలో అయితే కేవలం 1 సెంటు, గ్రామీణ ప్రాంతాల్లో కేవలం 1.5 సెంట్లతో మాత్రమే గృహాలు మంజూరు చేసిందని, వాటిని వచ్చే యేడాది మార్చిలోపు పూర్తీ చేసుకోవాలి లేకుంటే రద్దయిపోతాయన్నారు. టిడిపి పాలనలో మార్చి నాటికి 2,602 ఇళ్ళు పూర్తీ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, తమది పేదల పక్షపాత ప్రభుత్వమని, ఒక్కసారి ఓటు వేసిందుకు 5 యేళ్ళు మొత్తం ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రజల సహకారంతో సర్వతోముఖాభివృద్ధి చేస్తామని, అందుకు అధికారులు జవాబుదారిగా,నీతినిజాయితితో సేవలు అందించాలన్నారు. ఎన్‌టిఆర్ కాలనీల్లో విద్యుత్, రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ, వీధిలైట్లు తదితర మౌళిక వసతులను సత్వరం పూర్తీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడితో పాటు డిఇ వెంకటరమణారెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రహ్లాద, తెదేపా అర్బన్ కన్వీనర్ బి.రామాంజినేయులు, రూరల్ కన్వీనర్ విజయ్‌కుమార్, పుడా చాజీ ఛైర్మన్ సుధాకర్, మాజీ ఎంపిపి శ్రీరామ్ రెడ్డి,రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ రఫి, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఉమాపతి, మాజీ ఎంపిపి రాములమ్మ, టిడిపి నేతలు పుల్లప్ప, మాల మనోహర్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పకడ్బంధీగా పెన్షన్ల పంపిణీ చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

అక్టోబర్ 1వతేదీన జిల్లాలో పెన్షన్ల పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ గురించి డిఆర్‌డిఎ పిడి, డిపిఒ, ఆర్డీఒలు, ఎల్‌డిఎం, బ్యాంకు అధికారులు, ఎంపిడిఒలు, ఏపిఎంలు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 1వతేదీన ఉదయం 6 గంటలకు జిల్లాలో పెన్షన్ల పంపిణీ మొదలుపెట్టాలన్నారు. పెన్షన్ల మొత్తానికి సంబంధించి బ్యాంకుల్లో నగదును అందుబాటులో పెట్టుకోవాలని, సంబంధిత అధికరాలు పెన్షన్ మొత్తాన్ని డ్రా చేసుకుని పెన్షన్ పంపిణీ చేయాలన్నారు. ప్రత్యేక దృష్టి సారించి వేగం తగ్గించకుండా సకాలంలో పెన్షన్ల పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెన్షన్ల పంపిణీ చేపడుతోందని గ్రామ, మండల స్థాయి అధికారులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. జిల్లాలో పెన్షన్ల పంపిణీ త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్రంలో జిల్లాను నెంబర్-1 స్థానంలో నిలపాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ, డిఆర్‌డిఎ పిడి ఓబులమ్మ, ఆర్డీఒలు, ఎంపిడిఒలు, ఎల్డిఎం, ఏపిఎంలు, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# జగన్ ఇళ్ల పేరుతో రూ.7వేల కోట్లు దిగమింగిన వైసిపి నాయకులు





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ, నిలిచిపోయిన ఇల్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**

వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నవరత్నాలు, పేదలందరికి ఇల్లు అనే పేరుతో రూ7వేల కోట్లు వైసిపి నేతలు దిగమింగారని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. శనివారం సాయంకాలం పట్టణ సమీపంలోని బిటిపి లేఅవుట్ మన ఇల్లు, మన గౌవరం అనే పేరుతో లబ్దిదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ ప్రభుత్వం భూమికొనుగోలులో ఒక్క రాయదుర్గం నియోజకవర్గంలోనే రూ.3వేల కోట్లు వైసిపి నేతలు బోంచేశారని ఆయన మండిపడ్డారు. 2019 ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు తప్పుడు హామీ ఇచ్చాడని, నవరత్నాల ఇల్లు పేరుతో రాష్ట్రంలో 25లక్షలు ఇల్లు నిర్మిస్తామని చెప్పిన జగన్ ప్రజలను నిలువునా మోసం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు రైతుల వద్ద కారుచౌకగా భూములు కొని ప్రభుత్వానికి ఎక్కువ రేట్లకు అవే భూములను అమ్మారన్నారు. వీటన్నింటిపై విచారణ జరుగుతోందని వారందరికి తగిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పేద వాడిపేరుతో వైసిపి నాయకులు తిన్న ప్రతి పైను కక్కించడానికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటును ఆసరాగా తీసుకొని కొంతమంది వైసిపి నాయకులు దలారుల అవతారంతో మేమే ఇళ్ల కట్టిస్తామని వారితో వేలకు వేలు అక్రమంగా వసూళ్ల చేయడంతో పాటు వారి ఇల్లు పూర్తి చేయకుండా బిల్లులు స్వాహా చేసిన ఉదంతాలు ఉన్నాయన్నారు. వారందరితో పోలీసులకు ఫిర్యాదు చేయించి గృహనిర్మాణశాఖ అధికారులతో రిపోర్టును ఇప్పించి పేద వాడి డబ్బులు ఖాజేసిన వారితో ఆ డబ్బులను తిరిగి ప్పించడానికి కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణానికి పెద్దపీట వేస్తోందని, 2025 మార్చి 31వ తేదీలోపు ఇల్లు నిర్మాణం పూర్తి అయ్యేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి, తహసీల్దార్, హౌసింగ్ అధికారులు, పట్టణాధ్యక్షుడు రాజు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


















## లడ్డు పవిత్రతను సీఎం చంద్రబాబు అపవిత్రం చేశాడు...మెట్టు

రాయదుర్గం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మెట్టు గోవిందరెడ్డి, నాయకులు

తిరుమలలో లడ్డు పవిత్రతను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అపవిత్రం చేశాడని వైయస్ ఆర్‌సిపి నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి దేవాలయంలో వైసిపి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డు గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని పేర్కొన్నారు. స్వామివారికి అనేక సారున్ల పటఉట్టు వస్త్రాలు గతంలో జగన్‌మోహన్‌రెడ్డి సమర్పించారని, ఆయన తిరుపతి కొండపైకి వెళ్తుండగా డిక్లరేషన్ అడగడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ ఛైర్మెన్లు వలీబాషా, శ్రీనివాస్‌యాదవ్, పట్టణ కౌన్సిలర్లు, వైకాపా నాయకులు మల్లికార్జున, శ్రీనివాసులు, పొరాళ్ల శివ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామసభలను వివిధ తేదీల్లో నిర్వహించాలి

డి.హిరేహాళ్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న సభ్యులు

అక్టోబర్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే గ్రామసభలను సక్రమంగా ఒకే తేదీన, ఒకే సమయంలో కాకుండా వివిధ తేదీల్లో నిర్వహించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సంస్థ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి ఆత్మనంద, ప్రచార కార్యదర్శి వేణుగోపాల్‌రాయ్, భీమసేన, రవి, త్రినాథ్ తదితరులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓకు వారు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒకే తేదీన, ఒకే సమయంలలో ఒకటి కంటే ఎక్కువ గ్రామాలలో సభలుషెడ్యూల్‌లో పెట్టడం, అన్నిశాఖల అధికారులు అన్నిగ్రామ సభలకు కాకపోవటం, గైర్హాజరైన అధికారులపై క్రమశిక్షణ చర్యలను తీర్మానం చేయకపోవడం, సభలో ఎక్కువమంది కూర్చునే ఏర్పాట్లు చేయకపోవటం, గ్రామ సచివాలయ సిబ్బంది మాత్రమే కూర్చొవటం, గ్రామ ఓటర్లకు సరైనంత కూర్చోగలిగే అవకాశం ఉండకపోవటం, గ్రామసభలో జిఓ నెంబర్ 791ప్రకారం అజెండా లేకపోవటం, గ్రామసభల నిర్వహణను ఆడియో మరియు విడియో రికార్డింగులు చేకపోవటం తదితర వాటిని తెలియజేశారు. అలాగే గ్రామసభల సక్రమ నిర్వహణ సులభతరం చేయగలరని వారు ఆశిస్తున్నామన్నారు.

## ఘనంగా గుర్రం జషువా జయంతి వేడుకలు



సభను ఉద్దేశించి మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ.

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని కేటిఎస్ డిగ్రీ కళాశాలలో గుర్రం జాషువా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డా.కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేడు నవయుగ కవి చక్రవర్తి, కవికోకిల గుర్రం జాషువా జయంతి సంఘ సంస్కరణే లక్ష్యంగా సాహిత్యాన్ని సృష్టించిన కవి జాషువా అన్నారు. తెలుగు సాహితీలో కంలో దిగ్గజ వ్యక్తిగా పిలిచిన కవి జాషువ అన్నారు. నేటి తరాలు జాషువా స్ఫూర్తి ప్రదాతగా స్వీకరించాలని ఆయన రచనలు సామాజిక చైతన్యాన్ని కలిగించడంలలో ప్రధాన భూమికను పోషించాయని, జాషువా అనగానే ఆయన రాసిన గబ్బిలం, శ్మశాన వాటిక, క్రీస్తు చరిత్ర గుర్తుకువస్తాయని తెలిపారు. ప్రత్యేక తెలుగు అధ్యయనం చేస్తున్న విద్యార్థినీ విద్యార్థులు జాషువా రచనతోని సారాంశాన్ని అర్థం చేసుకోవాలని, రచనలు చేసే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు మల్లికార్జున, చరిత్ర అధ్యాపకులు నాగమణి, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ అండ్ వెల్ఫేర్ సభ్యులుగా ఎన్‌జిఓ కోటలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌కు అవకాశం

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



ట్రస్ట్ సభ్యులు బద్దేనాయక్

కళ్యాణదుర్గం డివిజన్ ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో ఎన్‌జిఓ కోటాలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌కు ఆర్‌డిఓ స్థానం కల్పించారు ఎన్‌జిఓల కోటాలో ఆర్‌డిటి తర్వాత ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌కు స్థానం కల్పించినందుకు ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్, వైస్ చైర్మన్ సురేష్ కుమార్ హర్షం వ్యక్త పరిచారు. ట్రస్ట్ తరుపున ఎస్సీ/ఎస్టీ మానిటరింగ్ సభ్యునిగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు హరీష్ కుమార్ ఎన్నికయ్యారు. ఆర్‌డిటి సంస్థ తరుపున ఆర్‌డిగా పని చేస్తున్న సుబ్బారావు ఎన్నికయ్యారు. ఆర్‌డిటి సంస్థ తరుపున ఆర్‌డిగా పని చేస్తున్న సుబ్బారావు ఎన్నికయ్యారు. ఇన్ఫినిటీ చారిటబుల్‌ట్రస్ట్‌కు స్థానం కల్పించినందుకు ఆర్‌డిఓకి ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్, సభ్యులు అబ్దుల్ వాహబ్, సాయినాథ్, తిప్పేస్వామి, మహాలింగ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం

శెట్టూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మండల కన్వీనర్ గురు ప్రసాద్

మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమంపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని సచివాలయంలో కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సంరద్భంగా మాజీమండలకన్వీనర్ గురు ప్రసాద్ మాట్లాడుతూ.. ఇల్లు లేనివారికి ఇల్లు నిర్మించుటకు, 2014-19 సంవత్సరంలో ఎన్టీఆర్ ప్రభుత్వఇళ్లకు, ఇంటిపెండింగ్ బిల్లులుమంజూరు చేస్తారని, జగన్‌ప్రభుత్వం నిర్మించిన ఇళ్లకుకూడా బిల్లునుమంజూరు చేయడం మాట్లాడటం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో, ఎంపిడిఓ, శెట్టూరు గ్రామ సర్పంచు ఊరల కుమార్, ఉప సర్పంచు ఆంజినేయులు, హౌసింగ్ ఏఈ, హౌసింగ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ మనోహర్, సచివాలయ సిబ్బంది స్కూల్ కమిటీ చైర్మన్‌లు, ఆశా వర్కర్లు, డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు లబ్దిదారులు ముఖ్య నాయకులు శెట్టూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ రేబిస్ దినోత్సవం-2024

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



కెఎల్‌డి టౌన్01 : టీకాలను వేస్తున్న పశువైద్యాధికారి రమేష్

నేడు శనివారం ప్రపంచ రేబిస్ వ్యాధి దినోత్సవం సందర్భంగా కళ్యాణదుర్గం మండల పరిధిలోని మనుషులకు, పశువులకు ముఖ్యంగా కుక్కకాటు ద్వారా వ్యాప్తి చెందే రేబిస్ వంటి ప్రాణాంతక వ్యాధి ప్రబలకుండా కాపాడుట కొరకు సహయ సంచాలకులు డాక్టర్ ఎన్.శ్రీనివాస్ గుప్తా, మ ండల పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో పాఠశాలలో పిల్లలకు రేబిస్ వ్యాధి వ్యాప్తి నివారణ చర్యలు, కుక్క కరిచినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పిల్లలకి అవగాహన కల్పించడం జరిగింది. మండలంలోని కళ్యాణదుర్గం, ముద్దినాయునిపల్లె, గోళ్ళపశు వైద్యశాలలో, రైతు సేవా కేంద్రాలలో వీధి కుక్కలకు ఉచిత రేబిస్ టీకాలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 74 కుక్కలకు, పిల్లులకు ముందస్తు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేస్, పశు గణ సహాయకుడు రామమూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ గుల్జాద్ బేగం, పశు సంవర్ధక సహాయకుడు ఎర్రిస్వామి అటెండర్స్ వెంకటరమణ, శివ మున్నగు వారు పాల్గొన్నారు.

## అన్యమతస్తుడైనా అన్నిమతాలను గౌరవించడం నేర్చుకోవాలి సర్పంచ్ మల్లేల వనిత

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త,



కొండాపురం సర్పంచ్ మల్లేల వనిత

అన్యమతస్తుడైనా అన్నిమతాలను గౌరవించడం నేర్చుకోవాలని యస్ కొండాపురం సర్పంచ్ మల్లేల వనిత అన్నారు.గతకొన్నిరోజులుగా తిరుపతి లడ్డు కల్తీపై అనేక అరోపణలు వస్తున్న నేపథ్యంలో సర్పంచ్ మల్లేల వనిత మాట్లాడుతూ మాజిముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి పవిత్రమైన లడ్డును అపవిత్రంచేశారని అన్నారు.హింధువుల మనోభావాలు దెబ్బతీసేలా లాడ్డులో జంతువుల కోవ్వును కలిపి తిరుపతి లడ్డును అపవిత్రంచేశారని అన్నారు.ఇప్పటికైనా వైసీపి నాయకులు తాముచేసిన తప్పులకు ఒప్పుకొని వెంకటేశ్వరస్వామిని క్షమాపణలు కోరాలని అన్నారు.వైసీపి ప్రభుత్వం చేసిన తప్పును తెలుగుదేశంపార్టీకి అంటగట్టాలని చూస్తున్నారని అన్నారు.అన్యమతస్తుడైనా అన్నిమతాలను గౌరవించడం నేర్చుకోవాలని అన్నారు.

## గ్రామాలలో సీజనల్ వ్యాదులు ప్రజలకుండా చూడండి డాక్టర్ రాజేష్‌కుమార్

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త,



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్

మండల కేంద్రం లోని ప్రాథమిక అరోగ్యకేంద్రంలో శనివారం మండల వ్యాప్తంగా వున్న ఎయన్‌యంలతో సమీక్షా సమావేశంలో డాక్టర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో విసజ్వరాలు ప్రజలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.గ్రామాలలో మురుగునీరు నిలిచినచోట బ్లీచింగ్ చెల్లించాలని అన్నారు.దోమలు ప్రబలకుండా ఫాగింగ్ చేయించాలని అన్నారు.ప్రతిఒక్కరు రిజిస్టర్‌ను మైన్‌టేన్ చేయాలని సమావేశంలో వివరించారు.

## దాతల సహకారంతో అయ్యప్పస్వామి దేవాలయం అభివృద్ధి

-ఆలయానికి గ్రానైట్ బండలు అందచేసిన రమేష్‌రెడ్డి, వాల్మీకి నరేంద్ర

చిలమత్తూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



ఆలయానికి గ్రానైట్ బండలు అందచేసిన దృశ్యం

మండల కేంద్రంలో నూతంగా నిర్మిస్తున్న శ్రీఅయ్యప్పస్వామి దేవాలయాన్ని దాతల సహకారంతో నిర్మిస్తున్నారు. స్థానికులు తమకు తోచిన సహాయ సహకారాలతో ఆలయం పూర్తి చేయడానికి దాతలు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా దాదాపు 40 వేల రూపాయల విలువగల 900 చదరాల గ్రానైట్‌ను చిన్నన్నపల్లికి చెందిన రమేష్‌రెడ్డి, చిలమత్తూరుకు చెందిన తలారి నరేంద్ర అందచేశారు. దేవాలయం కమిటీ వారు అడుగగానే దాతలు స్పందించడంతో వారికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## లేపాక్షి ఆలయ ఉత్తమ గైడుగా విరూపన్న

-ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీచైర్మన్ రామానందన్

లేపాక్షి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న గైడ్ విరూపన్న

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో గైడుగా పనిచేస్తున్న విరూపన్న ఈ ఏడాది ఉత్తమ గైడుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజయవాడలో పర్యాటకశాఖ నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ప్రశంసా పత్రంతో పాటు మెడల్ అందచేశారు. దేవాలయంలో 10 సంవత్సరాలుగా తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో ఆలయానికి విచ్చేసే పర్యాటకులకు ఆలయ చరిత్ర వివరిస్తూ వుంటారు. దీనిని గుర్తించిన పర్యాటకశాఖ విరూపన్నను ఉత్తమ గైడుగా ఎంపిక చేసి విజయవాడలో జరిగిన కార్యక్రమంలో టూరిజం మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రంతో పాటు మెడల్‌ను అందచేశారు. అదేవిధంగా శనివారం లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఉత్తమ గైడుకు ఎంపికైన విరూపన్నను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయశాఖ సహాయకులు మల్లికార్జున, పురావస్తుశాఖ సహాయకులు రాము, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్, కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రామానందన్ మిత్రులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



విరూపన్నను సన్మానిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్

## చంద్రబాబువి అసత్య ప్రచారాలు

-వైసిపి నాయకుడు వేణురెడ్డి

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



ఆలయం వద్ద టెంకాయలు కొడుతున్న వేణురెడ్డి, తదితరులు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడువి అసత్య ప్రచారాలు అని హిందూపురం వైసిపి నాయకుడు వేణురెడ్డి అన్నారు. శనివారం హిందూపురం పట్టణం లోని శ్రీపేట వెంకటరమణస్వామి ఆలయంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వస్వాల్లి పవిత్రతను స్వామివారి లడ్డు ప్రసాదం విశిష్టతను, టిటిడి పేరు ప్రఖ్యాతలను రాజకీయ కోణంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అసత్య ప్రచారాలతో వాడుకుంటున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబునాయుడు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడడం దారుణమన్నారు. రాష్ట్రంలో ఇలాంటి పాలన సాగడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటన్నారు. స్వామివారి విశిష్టతను అపవిత్రం చేసినందుకు చంద్రబాబునాయుడు పాపాన్ని ప్రక్షాలన చేసేందుకు నియోజకవర్గంలో ప్రతి ఆలయంలో పూజలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్ బాధ్యతలు స్వీకరణ

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



బాధ్యతలు స్వీకరిస్తున్న కమీషనర్

హిందూపురం మున్సిపల్ కమీషనర్‌గా శ్రీనివాసులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన శ్రీకాంత్‌రెడ్డి బదిలీపై వెళ్లడంతో నూతన మున్సిపల్ కమీషనర్‌గా శ్రీనివాసులు నియమించారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన కమీషనర్‌ను కార్యాలయంలో అధికారులు, సిబ్బంది, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## బాలాజీ ఆలయంలో ప్రత్యేక పూజలు

హిందూపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



పూజల్లో పాల్గొన్న ఉదయ్, తదితరులు

మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు శనివారం హిందూపురం పట్టణంలోని లక్ష్మీపురం లో వెలసిన శ్రీ బాలాజీ ఆలయం లో లైఫ్‌వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉదయ్‌కుమార్, లేపాక్షి వైసిపి కన్వీనర్ నారాయణస్వామి, అంజన్‌రెడ్డి, తదితరులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల లడ్డులో కల్తీ జరిగిందంటూ చంద్రబాబు చేస్తున్న అసత్య ఆరోపణలను ఈ సందర్భంగా వారు ఖండించారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు చోళసముద్రం విద్యార్థి ఎంపిక

లేపాక్షి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని

యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గత నెలలో జిల్లా స్థాయి యోగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అండర్-14 విభాగంలో సబ్ జూనియర్ బాలికల విభాగంలో భువనశ్రీ అనే విద్యార్థి యోగాసన పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఈ బాలిక అక్టోబర్ 5న కర్నూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో పాల్గొననుంది. చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవనశ్రీ 7వ తరగతి చదువుతోంది. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, పిడి ఆదినారాయణ, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ చెన్నకృష్ణ, తదితరులు విద్యార్థిని ఘనంగా సన్మానించారు.

## లేపాక్షి నూతన ఎస్‌ఐగా నరేంద్ర బాధ్యతల స్వీకరణ

లేపాక్షి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ నరేంద్ర

లేపాక్షి మండల నూతన ఎస్‌ఐగా నరేంద్ర శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ వున్న ఎస్ఐ గోపి బదిలీపై తనకల్లుకు వెళ్లారు. దీంతో ఎస్ఐ నరేంద్ర బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపడతామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరిగినా తనకు తెలియచేయాలని ఆయన ప్రజలను కోరారు.

## ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా హోమం

గుత్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



జనసేన కార్యకర్తలు హోమం చేస్తున్న దృశ్యం

పవిత్ర తిరుమల లడ్డులో జరిగిన కల్తీ వ్యవహారంపై ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా శనివారం ఆ పార్టీ శ్రేణులు దీక్షలు చేపట్టారు. స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక హోమం గావించి పూజలు చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసిన నెయ్యి కల్తీ కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం కన్వీవర్ వాసగిరి మణికంఠ, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు సురేష్‌రాయల్, వెంకటేష్, బ్రహ్మయ్య, వెంకటపతినాయుడు, నాగయ్యరాయల్, ఓబులేసు, ఖాదర్, వంశీ, కార్తీక్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

-సత్యసాయి జిల్లా డిఇఓ మీనాక్షి

అమరాపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

అమరాపురం కెజిబివి పాఠశాలను జిల్లా విద్యాధికారి మీనాక్షి, జిసిడిఒ సంపూర్ణ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, అన్ని వసతులు కల్పించాలని వారు తెలియచేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. మౌళిక వసతులపై ఆరా తీశారు. వారి వెంట మండల విద్యాధికారి రాఘవయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి వున్నారు.

## లబ్దిదారులు గృహ నిర్మాణపై అవగాహన సదస్సు

బెలుగుప్ప, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



నిర్మించిన ఇంటినిపరిశీలిస్తున్న అధికారులు

బెలుగుప్ప మండల కేంద్రంలో బెలుగుప్ప, గంగవరం, శీర్పి, కాలువపల్లి, ఎర్రగుడి గ్రామాల్లో లబ్దిదారులకు గృహ నిర్మాణ అవగాహన సదస్సును హౌసింగ్ అధికారి శివారెడ్డి, తహశీల్దారు షర్మిల, లబ్దిదారులకు అవగాహన సదస్సును కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014-19 సంవత్సరంలో అర్ధాంతరంగా ఆగిపోయిన ఎన్టీఆర్ ఇండ్లను, జగన్‌మోహన్‌రెడ్డి అందించిన ఇళ్లను కూడా పరిశీలించి వెంటనే ఇంటిని నిర్మించుకోవాలని వారికి తెలియజేశారు. నిర్మించిన దానికి బిల్లులు అందజేస్తామని తెలుగు దేశం పార్టీ నాయకులు మల్లికార్జున లబ్దిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి రామచంద్ర, పంచాయితీ సెక్రెటరీ వెంకటేషులు, సర్పంచు సాలీబాయి, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ముట్టడికి పిలుపు

కంబదూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మాట్లాడుతున్న నాయకులు

కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ ఎస్సీ, ఎస్టీ, జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ జేఏసీ దళిత గిరిజన సంఘాలు సోమవారం మున్సిపల్‌కార్యాలయ ముట్టడికి జేఏసి కంబదూరు మండల అధ్యక్షుడు దాబా రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఎస్సీ, ఎస్టీ, జేఏసి కమిటీ ఒక ప్రకటన విడుదలచేసింది. కావున కంబదూరు మండలంలో జేఏసి సంఘంలో పని చేసే ప్రతి ఒక్కరు కూడా పాల్గొనాలని విజయవంతం చేయాలని వారు కోరారు.

## రాయితీ ఉలవలు పంపిణీ

కంబదూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



ఉలవలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో టిడిపి నాయకులు ఏఓ జాఫర్ కలిసి శనివారం రైతులకు ఉలవలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఉలవలు తీసుకునేందుకు అర్హత కలిగిన రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకంతో రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని వారు తెలియజేశారు. 10 కెజిల ఉలవల ధర 174 రూపాయలకు ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. అంతేకాకుండా 80 శాతం రాయితీతో ఉలవలు ప్రభుత్వం అందించనుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రామ్మోహన్ చౌదరి, మ ండల కన్వీనర్ శివన్న, మాజీ ఎంపిపి లక్ష్మినారాయణ, దండా వెంకటేషులు, మాజీ సర్పంచు శ్రీరాములు, ఆవుల తిప్పేస్వామి, శ్రీకాంత్‌చౌదరి, బిజెపి నాయకులు చక్రవర్తి, గోపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## లడ్డు కల్తీ పట్ల అసత్య ప్రచారానికి నిరసనగా వైకాపా పూజలు



శివాలయంలో వైకాపా నేతలు పూజలు చేస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

పరమపవిత్రమైన తిరుమల లడ్డు వ్యవహారంలో చంద్రబాబునాయుడు అసత్య ప్రచారాలు గావిస్తున్నారని నిరసిస్తూ శనివారం వైకాపా ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు గావించారు. లడ్డు పట్ల అసత్య ప్రచారాలు గావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మల్లయ్య యాదవ్, క్రషర్ మధు, రాజ్‌కుమార్‌రెడ్డి, పివి రంగారెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, కుమార్, రమేష్‌రెడ్డి, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నేడే పూర్వ విద్యార్థుల కమిటీ ఎంపిక

కంబదూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మాట్లాడుతున్న పూర్వ విద్యార్థులు

మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించి నేడు ఆదివారం పూర్వ విద్యార్థుల నూతన కమిటీని ఎంపిక చేస్తున్నట్లు పూర్వ విద్యార్థుల సేవా సంఘం కమిటీ ఒక ప్రకటనలో శనివారం మీడియాకుతె లిపారు. ఈ మేరకు అనంతపురం మార్కెట్‌యార్డు సమావేశ భవనంలో ఉదయం 10 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. కావున తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులందరూ ఈ సమావేశంకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అనంతపురం జాయింట్-I సబ్ రిజిస్ట్రార్‌గా రమణారావు

**- శుభాకాంక్షలు తెలియజేసిన ఉద్యోగులు, డాక్యుమెంట్ రైటర్లు**

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్‌గా రమణరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గత కొంత కాలంగా ఆ పోస్టు ఖాళీగా వుంది. తాజాగా జరిగిన బదిలీల్లో ధర్మవరం సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న రమణరావును అనంతపురం జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేయడంతో ఆయన జిల్లా రిజిస్ట్రార్ జి.భార్గవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్‌కు ఆ కార్యాలయం ఉద్యోగులు, డాక్యుమెంట్ రైటర్లు పుష్పగుచ్ఛంలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయవంతంగా ముగిసిన క్రీడాపోటీలు



క్రీడలను ఆడిస్తున్న దృశ్యం

రాప్తాడు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైదానంలో స్కూల్ గేమ్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు. నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల్లోని మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి మల్లికార్జున పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి హాజరయ్యారు. మూడు మండలాల నుంచి దాదాపు 350 మంది క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాప్తాడు క్రీడలకు పుట్టినిల్లు లాంటిదని కానీ మండల, నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడానికి అవసరమైన క్రీడా మైదనాం మండల కేంద్రంలో లేకపోవడం చాలా ఇబ్బందికరం అని ఈ విషయం గురించి ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లి చర్చించి క్రీడా మైదనాం ఏర్పాటుకు తమవంతుగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పిడిలు రవితేజరెడ్డి, నాగమణి, నాగవేణి, సీనియర్ క్రీడాకారులు, పాఠశాల ఉపాధ్యాయులు సాయి ప్రసాద్, నల్లప్ప, కేశవయ్య, రోజా రమణి, మేరి మొదలగు వారు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు

**- తహశీల్దారు సాకే బ్రహ్మయ్య**



**సమావేశంలో మాట్లాడుతున్న మండల తహశీల్దారు సాకే బ్రహ్మయ్య**

శింగనమల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తామని తహశీల్దారు సాకే బ్రహ్మయ్య పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఆరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తహశీల్దారులు, ఆల్ పార్టీల సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఎల్ఓలు ఎప్పటికప్పుడు కొత్త ఓటర్లను 18 సంవత్సరాలు నిండిన వారిని నమోదు చేయాలని, అలాగే అనేక కారణాల వల్ల మరణించిన వారిని కుటుంబ సభ్యుల ఆమోదంతో ఓటరు జాబితా నుంచితొలగించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడైనా ఓటరు జాబితాలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సి.వెంకటేషు, సిపిఐ నాయకులు చెన్నప్ప యాదవ్, వైసీపీ నాయకులు చెన్నకేశవులు, ఎన్‌వి.నారాయణ, బిజెపి మండల నాయకులు ఓబిరెడ్డి, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ, వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ , ఎన్నికల డిటి రామకృష్ణ, ఆరు మండలాల తహశీల్దారులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన సదస్సులు



**సమావేశంలో మాట్లాడుతున్న మండల హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు**

శింగనమల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాచేపల్లి, సలకం చెరువు గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమంపై గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్‌ఏఈ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఇప్పటి వరకు మంజూరులో ఉన్న గృహాలలో కోటి 50 లక్షల గృహాలను అక్టోబర్ నెలాఖరులోపు, మిగిలిన గృహాలన్ని మార్చి 2025 నాటికి నిర్మాణాలు పూర్తి చేయనున్నట్లు ప్రభుత్వం ఆదేశించిందని అందుకోసం ఒక ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గృహాలు మంజూరు అయిన అన్ని లే ఔట్లకు, గ్రామసచివాలయాలకు ప్రత్యేక అధికారులను నియమించి లబ్ధిదారుల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు, విఆర్ఓలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, గృహ లబ్ధిదారులు హాజరయ్యారు.

## అనంత పద్మనాభుని ఆలయంలో అనంతపురం నృత్య విద్యార్థుల ప్రతిభ

అనంతపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురంలోని శ్రీ నృత్య కళానిలయం నాట్యాచార్యులు సంధ్యా మూర్తి శిష్య బృందం కేరళలోని తిరువనంతపురంలో ప్రముఖ ప్రాచీన పుణ్యక్షేత్రమైన శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయంలో, అతుక్కల్ అమ్మవారి దివ్య సన్నిధిలో సుమారు నాలుగు గంటలపాటు నృత్య నీరాజనం సమర్పించారు. భారతదేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన, ప్రాచీన రాజులు క ట్టించిన మహత్య కలిగిన శ్రీ అనంత పద్మనాభస్వామి ఆలయంలో నృత్య నీరాజనం చేయడం పిల్లల యొక్క పూర్వజన్మ సుకృతమని అనంత తొలి శాస్త్రీయ నృత్య అధ్యాపకురాలు సంధ్యమూర్తి తెలిపారు. రెండు రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి 8 గంటల వరకు శ్రీ నృత్య కళానిలయం విద్యార్థులు శ్రద్ధ, దివ్యశ్రీ, నా కావ్య, హస్విత, మహాలక్ష్మి, ఉపాశ్యసాయి, మోక్షిత, లాస్యప్రియ, ఇషిక ప్రియలు భరత నాట్యం, కూచిపూడి ప్రదర్శన చేసి కేరళ సంగీత అభిమానులను అలరించారని తెలిపారు. అలాగే సంగీత విభావరి కార్యక్రమంలో హరినామ సంకీర్తనలు, కర్ణాటక శాస్త్రీయ సంగీత గీతాలను సంధ్య మూర్తి, నాగమ్మ, వనమాల, భారతి, శోభ, మంజుల, గీతలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీనిధి రఘు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం అధికారులు ప్రశంసా పత్రము జ్ఞాపకాలతో అందరిని సత్కరించి, ప్రత్యేక దర్శనంతో శ్రీవారి దర్శనానికి ఏర్పాటు చేశారు.

## నూతన మద్యం పాలసీ ఉపసంహరించుకోవాలి

**- ప్రభుత్వమే మద్యం విక్రయించాలి - చర్చా వేదికలో వక్తలు**



చర్చా వేదికలో మాట్లాడుతున్న వక్తలు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 1వ తేది నుంచి ప్రవేశ పెట్టిన నూతన మద్యం పాలసీని ఉపసంహరించి తక్కువ ధరకే నాణ్యమైన మద్యం పాత విధానాన్ని కొనసాగించాలని పలు ప్రజా మహిళా కార్మిక సంఘాలు నేతలు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన మద్యం పాలసీని వ్యతిరేకిస్తూ మద్యం ఆదాయ వనరా ప్రజా సంక్షేమమా అనే అంశంపై శనివారం ఐద్వా ఆధ్వర్యంలో చర్చ వేదిక నిర్వహించారు. 5వ రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి అధ్యక్షతన ఎన్జీఓహోంలో నిర్వహించిన చర్చా వేదికకు రెడ్స్ సంస్థ అధ్యక్షురాలు భానుజా, ఇన్నర్ వీల్స్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీవల్లి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యఓఉరాలు పార్వతి ప్రసాద్, ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు సరస్వతి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు వలి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఐద్వ జిల్లా అధ్యక్షురాలు శ్యామల, జిల్లా కోశాధికారి చంద్రిక, జిల్లా ఉపాధ్యక్షురాలు రామాంజమ్మ తదితరులు హాజరయ్యారు. అక్టోబర్ 2వ తేది గాంధీ జయంతి సందర్భంగా సంపూర్ణ మద్యపాన నిషేదం జరగాలని కోరుతూ నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వమే మద్యం విక్రయించాలని, టెండర్ విధానంరద్దు చేయాలని, మద్యం విక్రయాల సమయంలో పెంచడం కుండా కుదించాలని, మద్యం పూర్తిగా నిషేదించకపోయినా నియంత్రించేంఉదకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు అరుణమ్మ, ప్రజానాట్య మండలి కృష్ణవేణి, మహిళా సమాఖ్యనగర కార్యదర్శి జానకి, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు అనిత, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షురాలు వెంకటేష్,జెవివి, సమత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వార్థ రాజకీయాలకు శ్రీవారిని వాడుకోపం దుర దృష్టకరం..

**- వైసిపి మండల కన్వీనర్ జూటూరు శేఖర్**



పూజా కార్యక్రమం అనంతరం వైకాపా నాయకులు

రాప్తాడు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్వార్థ రాజకీయాలకు శ్రీవారిని వాడుకోవడం దురదృష్టకరమని ఆ దేవాది దేవుడు చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని పండమేటి వెంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్ తెలిపారు. శ్రీవారి లడ్డూ విశిష్టతకు, తిరుమల పవిత్రతకు కూటమి నేతలు భంగం కలిగించారని, చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయడంతోపాటు స్వామివారి ఆగ్రహం రాష్ట్ర ప్రజలపై పడకూడదని ప్రార్థించామన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు శనివారం మండల కేంద్రంలో ఉన్న శ్రీపండమేటి వెంకటరమణ స్వామి దేవాలయంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వ్యవస్థలను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని మండి పడ్డారు. చివరకు కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని కూడా వాడుకోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రపంచమంతా వెంకటేశ్వరస్వామిని భక్తి శ్రద్ధలతో పూజిస్తారని ఎంతో విశిష్టత ఉన్న తిరుమల లడ్డూపై చంద్రబాబు దుష్ప్రచారం చేశారని మండి పడ్డారు. లడ్డూను స్వార్థ రాజకీయాల కోసం చంద్రబాబు వాడుకున్నారని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడకుండా నీరు అందిస్తాం

**- సర్పంచ్ శివశంకర్,కార్యదర్శి హిదయతుల్లా.**

అనంతపురం రూరల్,సెప్టెంబర్28ప్రభాతవార్త:



**చిన్నంపల్లిలో నూతనంగా వేసిన బోరును పరిశీలిస్తున్న సర్పంచ్ శివశంకర్,కార్యదర్శి హిదయతుల్లా**

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి పంచాయితీలో నివసించే ప్రజలు ఎవరు తాగునీటీ సమస్యతో ఇబ్బందులు పడకుండా వారికి నీరు అందిస్తామని సర్పంచ్ శివశంకర్,కార్యదర్శి హిదయతుల్లా తెలిపారు. శనివారం గ్రామంలో నూతనంగా వేసిన బోరెను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీలోని ప్రజలు తాగునీటీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి పోవడంతో పంచాయితీలోని ప్రజలు ఎటువంటీ తాగునీటీతో ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకుని పంచాయితీలో నూతన బోరును వేసి నీటీ సమస్యను పరిష్కరించాలని ఆదేశించడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పంచాయితీలో నూతన బోరును వేయించడంతో ఇందులో 3 ఇంచులు నీరు పడడంతో ఈ నూతన బోరుకు మోటారు బిగించి వాటీకి పైపులైన్ పనులు చేయించి ప్రజలకు తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. పంచాయితీలోని డ్రైనేజీ కాలువ ఎప్పటీకి అప్పుడు కార్మికులతో శుభ్రం చేయింతు కాలువలపై బ్లీసింగ్ పౌడర్ వేయడంతో పాటు వీధులో పాగింగ్ చేయించి ప్రజలు ఆనారోగ్యం భారినపడకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ

**- ఎంఈఓలు కృష్ణయ్య, నారపరెడ్డి**



**ఎంఈఓలు కృష్ణయ్య, నారపరెడ్డి**

నార్పల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉన్నత పాఠశాలలో ఖళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేసినట్లు మండల విద్యాధికారులు కృష్ణయ్య, నారపరెడ్డిలు తెలిపారు. శనివారం వారు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. నార్పల క్రీడా మైదానం ప్రహరీ గోడను పునఃనిర్మిస్తామని, ఆకతాయి ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామని వారు తెలిపారు.

## స్టేట్ బ్యాంకు మెసెంజర్ గుండెపోటుతో మృతి

నార్పల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



**పూజారి ఆది నారాయణ (ఫైల్‌ఫోటో)**

మండల కేంద్రంలోని స్టేట్ బా ్యంకులో మెసెంజర్‌గా విధులు నిర్వహిస్తున్న పూజారి ఆదినారాయణ (55) శనివారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు.

## చంద్రబాబుస్వార్థ రాజకీయాలకు శ్రీవారిని వాడుకోవడం దురదృష్టకరం

కందుకూరు వైసిపి నాయకులు.కార్యకర్తలు.

అనంతపురం రూరల్,సెప్టెంబర్28ప్రభాతవార్త:



**అంజినేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న వైసిపి నాయకులు. కార్యకర్తలు.**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వార్థ రాజకీయాలకు శ్రీవారిని వాడుకోవడం దురదృష్టకరమని అలాగే ఆయనకు మంచి బుద్ధి ప్రసాధించాలని కలియుగదైవం శ్రీ వెంకటేశ్వరస్వామీతో పాటు శ్రీ అంజినేయస్వామీని వేడుకోవడం జరిగిందని అనంత రూరల్ మండలం కందుకూరు పంచాయితీ వైసిపి నాయకులు, కార్యకర్తలు తెలిపారు. శ్రీవారి లడ్డూ విశిష్టతకు,తిరుమల పవిత్రతకు కూటమి నేతలు భంగం కలిగించారని, చంద్రబాబుచేసిన పాపాన్ని ప్రక్షాళన చేయడంతో పాటు స్వామివారి ఆగ్రహం రాష్ట్ర ప్రజలపై పడకూడదని శ్రీ అంజినేయస్వామీ వారిని ప్రార్థించామన్నారు.వైసిపి అధినేత మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు శనివారం కందుకూరు గ్రామంలోని శ్రీ అంజినేయస్వామీ దేవాలయంలో వైసిపినాయకులు,కార్యకర్తలు స్వామివారికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమల లడ్డునూ కలుషితం చేయకున్న చేసిన్నట్లు చంద్రబాబు ప్రచారం చేసి లడ్డూను స్వార్థ రాజకీయాల కోసం వాడుకున్నారని ఆరోపించారు.ప్రపంచమంతా శ్రీవెంకటేశ్వర స్వామీని భక్తిశ్రద్ధలతో పూజిస్తారని,ఎంతో విశిష్టత ఉన్న తిరుమల లడ్డూపై చంద్రబాబు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ఘెర అపచారం చేసిన నేపథ్యంలో స్వామీవారి ఆగ్రహం రాష్ట్ర ప్రజలపై పడకుండా ఉండాలనే ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగాలు నిర్వహించిన అధికారులు



**అక్కంపల్లిలో వేరుశెనగ పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు**

అనంతపురం రూరల్,సెప్టెంబర్28ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ పొలం అక్కంపల్లిలోని రైతు డి.పుల్లమ్మ,ఆదినారాయణరెడ్డి వేసిన వేరుశెనగ పంటలో ఏడిఏ రవి,మండల వ్యవసాయశాఖ విస్తరణ అధికారులతో కలసి పంట కోత ప్రయోగాలను పరిశీలించి అనంతరం పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ వేరుశెనగ పంటకోత ప్రయోగాలు 5 ఇంటు 5 మీటర్స్‌లో కోత నిర్వహించి వాటీ వేరుశెనగ కాయాల యొక్క తూకంను నిర్వహించగా 1050 గ్రాములుగా పంట దిగుబడి వచ్చిందని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు మురళికృష్ణ,శిరీష,రైతు సేవ సిబ్బంది శివశంకర్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అలవాట్లతో గుండెను కాపాడుకుందాం

**- కిమ్స్ సవేరా కార్డియాలజిస్ట్ డాక్టర్ మూడే సందీప్**

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



**కార్డియాలజీ డాక్టర్ మూడే సందీప్**

తమ అలవాట్లతో గుండె వ్యాధులు రాకుండా గుండెను కాపాడుకుందామని కిమ్స్ సవేరా ఆసుపత్రి సీనియర్ ఇంటర్‌వేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ మూడే సందీప్ సూచించారు. అంతర్జాతీయ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన గుండె సంరక్షణపై మాట్లాడుతూ.. ఈ ఏడాది యూజ్ హార్ట్ ఫర్ యాక్షన్ కార్యక్రమాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందని ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి, చొరవ చూపడానికి ప్రోత్సహిస్తుందన్నారు. గుండె వ్యాధులు రాకుండా నిరోధించడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రధానంగా ఆహార అలవాట్లను పెంచుకోవడం, వ్యాయామాలు చేయడం, మద్యపానం, ధూమ పానాలకు దూరంగా ఉండటం వంటివి అలవర్చుకోవడం వల్ల గుండెను సంరక్షించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు గుండె ప్రాముఖ్యతను, గుండెపోటు లక్షణాలను వాటి నివారణ మార్గాలపై అవగాహన కల్పించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## పాలనలో వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే డైవర్షన్ పాలిటిక్స్



**పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వైకాపా నేతలు**

శింగనమల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

పాలనలో వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని నాయినవారిపల్లి గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త ఎం.వీరాంజినేయులు మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డు విశిష్టతకు, తిరుమల పవిత్రతకు కూటమి నేతలు భంగంకలిగించారని, చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయడంతోపాటు స్వామివారి ఆగ్రహం రాష్ట్ర ప్రజలపై పడకూడదని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు రవికుమార్‌నాయక్, ఎన్‌వి.నారాయణ, చుట్టాల బాలకృష్ణ, వెంకటరాముడు, నారాయణస్వామి, భాస్కర్‌రెడ్డి, ఎల్.నాగరాజు, నాగవర్దన్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, శీనానాయక్, ఆ దిశేషు, ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి, శివారెడ్డి, నరసయ్య, చెన్నకేశవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో ఘనంగా స్పోర్ట్స్ మీట్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

నగరంలో కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శనివారం స్పోర్ట్స్ మీట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఒలంపిక్ జ్యోతిని ప్రజ్వాలన చేసి స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడుతూ...ప్రస్తుత రోజుల్లో క్రీడలు విద్యార్థులకు చాలా ముఖ్యమని, మానసిక ఒత్తిడిని జయించడంతో పాటు మానసికోల్లాసాన్ని కలిగించడానికి క్రీడలు చాలా దోహదం చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, డీన్లు రిషిబాల, ముత్యాలన్న, సతీష్ కుమార్, కో-ఆర్డినేటర్ రాధాకృష్ణ నాయుడు, పీఈటీలు రవిరాజ్, విజయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



**కక్కలపల్లిలోని డ్రైనేజీ కాలువలపై ఫాగింగ్ చేస్తున్న కార్మికులు.**

అనంతపురం రూరల్,సెప్టెంబర్28ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి పంచాయితీలోని వీధులు ప్రతిరోజు శుభ్రం చేస్తు పంచాయితీలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయితీ కార్మికులకు కార్యదర్శి యు.హిదయతుల్లా తెలియజేశారు. కక్కలపల్లి పంచాయితీలో శనివారం కాలనీలోని వీధులోని డ్రైనేజీ కాలువలను కార్మికులు శుభ్రం చేసి కాలువలపై బ్లీసింగ్ పౌడర్ వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలో నివసించే ప్రజలు ఎవరు ఆనారోగ్యం బారినపడకుండా తగు చర్యలు తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు పంచాయితీలో ప్రతి రోజు డ్రైనేజీ కాలువలు కార్మికులతో శుభ్రం చేయించి కాలువలపై బ్లీచింగ్ పౌడర్‌ను వేయించి,పాగింగ్ చేసి పరిసరాలను పరిశుభ్రం ఉంచడం జరుగుతుందన్నారు.

## డీలర్ల నియామకం ఉత్తర్వులు ఇచ్చిన తహాశీల్దార్



**కొత్తడీలర్లకు ఉత్తర్వులు అందజేస్తున్న తహాశీల్దార్ పుణ్యవతి**

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ఆదేశాల మేరకు బుక్కరాయసముద్రం మండల పరిదిలో 52 రేషన్ డీలర్లషాపులుంటే అందులో 34 మందికి శనివారం మండల తహాశీల్దార్ పుణ్యవతి ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతూ మిగిలిన 18 మందికి త్వారలోనే ఉత్తర్వులు అందజేస్తామన్నారు.ఉత్తర్వులు పొందినవారు అందరు అక్టోబర్ 1వ తేదినుండి రేషన్ పంపిణీచేయనున్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి మాజి మండల కన్వీనరు దండువారిపల్లి ఆదినారాయణ నూతనంగ ఉత్తర్వులు పొందిన డీలర్లు పాల్గొన్నారు.

## స్వామి ప్రభుత్వనికి మంచి బుద్ధిని ప్రసాదించు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 28 ప్రబాతవార్త



**శివాలయంలో ప్రత్యేక పూజలు చేయిస్తున్న వరికూటి కాటమయ్య**

శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి కూటమి ప్రభుత్వనికి మంచి బుద్ధిని ప్రసాదించుస్వామి అని శింగనమల నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆదేశాల మేరకు కాశీవిశ్వేశ్వర దేవాలయంలో శనివారం ప్రత్యేకపూజలు చేయించిన వైసీపీ మండల ఎస్సీ సెల్ కన్వీనరు వరికూటి కాటమయ్య, ఈ సందర్బంగ ఆయన మాట్లడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తిరుమల దేవస్థానానికి పోతుంటే ఆక్షాంక్షల విధించి 30 యాక్ట్ అమలుచేసి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడాన్ని తీవ్రంగ ఖండిస్తూన్నాం. కూటమి ప్రభుత్వం ఏర్పాటైయి వందరోజులు అయినా చేసింది ఏమిలేదన్నారు.ఎన్నికలముందు ఇచ్చిన సూపర్ సిక్స్‌లో ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు.ఇప్పుడు కులాలమీద మతాలమీద రాజకీయాలుచేస్తున్నారు.తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలు ఊరుకోరు ఇలాగే కొనసాగితే తిరుగుబాటు మొదలౌవుతున్నారు.

## గృహనిర్మాణాలను వేగవంతంచేయండి



అవగాహన సదస్సులో పాల్గొన్న అదికారులు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 28 ప్రబాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని హౌసింగ్ కాలనీల యందు అవగాహన సదస్సు మండల ప్రత్యేక అదికారి శ్రీదేవి,హౌసింగ్ డిఇ శ్రీమన్నారాయణ,ఎఇ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం గృహనిర్మాణ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతూ గృహనిర్మాణాలు ఆర్‌ఎల్,ఆర్‌సిలో ఉన్న లబ్ధిదారులందరు అక్టోబర్ నాటికి పూర్తిచేసుకోవాలన్నారు. బిబిఎల్ నుండి ఎల్‌ఎల్ వరకు ఉన్న లబ్ధిదారులను మార్చి 25లోపు పూర్తిచేసుకోసుకోవాలి మార్చి 25 తర్వాత ప్రభుత్వం నుండి ఎటువంటి బిల్లులు రావని చెప్పడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఇఓఆర్డి దామోదరమ్మ,వెలుగు ఎపియం నారాయణస్వామి, సచివాలయం సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరికి పతకాల పంట

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

నగరంలో గుత్తి రోడ్డులోని మాంటిస్సోరి విద్యార్థులు ఇటీవల తాడిపత్రికలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో అండర్-50 కేజీ, అండర్-45 కేజీ విభాగాలలో పతకాల పంట పండించారు. 9వ తరగతి విద్యార్థులు ఎస్.అర్షియ, కె.హేమంత్, 8వ తరగతి విద్యార్థి కె.చరణ్‌లు అత్యంత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాలు చేజిక్కించుకున్న సందర్బంగా ఆ విద్యార్థులను శనివారం పాఠశాల కరస్పాండెంట్ సి.సూర్య నారాయణరెడ్డి, కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపాల్ ఎ.రమా దేవిలు అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో కూడా చురుగ్గా రాణించే విధంగాఈ తమ పాఠశాల ప్రోత్సాహమిస్తుందన్నారు.

**CHANGE OF NAME**

I, DASARI SUNITHA RAJ (OLD NAME) W/O DASARI RAJ KUMAR, H.NO-11-732, THOGATA STREET, DHARMAVARAM, S.S-DT, A.P CHANGING MY NAME FROM DASARI SUNITHA RAJ (OLD NAME) TO **DASARI SUNITHA** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **DASARI SUNITHA** (NEW NAME) FOR ALL PURPOSES

**CHANGE OF NAME**

I, DASARI RAJA KUMAR(OLD NAME) S/O VENKATESH ASWARTH NARAYANA DASARI, H.NO-11-732, THOGATA STREET, DHARMAVARAM, S.S-DT, A.P CHANGING MY NAME FROM DASARI RAJA KUMAR (OLD NAME) **TO DASARI RAJ KUMAR** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **DASARI RAJ KUMAR** (NEW NAME) FOR ALL PURPOSES

**IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (Ist ADDL. DISTRICT JUDGE) ::ANANTAPURAMU**

**M.V.O.P. No.5/2022**

BETWEEN:

1) Penikalapati Venkata Rangamma,
2) Penikalapati Hithasree (Minor Rep by it NF & guardian by 1st Petitioner & Others ..**Petitioners**

AND

Alla Siva Ramakrishna Reddy & others.

...**Respondents**

**NOTICE TO RESPONDENT No. 1**

To:

**1.** Alla Siva Ramakrishna Reddy, S/o Veera Reddy, D.No: 13-648, Sastry Nagar, Putluru Road, Tadipatri, Ananthapuramu District. (Owner of the Bus bearing No: AP 02-TC-0045)

**పై దావాలోని మొదటి ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము పై కోర్టు వారు 08-10-2024వ తేది ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. కావున ఆ రోజు మీరు స్వతహాగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఏమైనా ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.**

**కోర్టు వారి ఉత్తర్వు మేరకు**

G.Venkatesulu, Y.Lepakshi Naidu

**Advocates, Anantapur. Cell : 9440333829**

# రాష్ట్ర హైకోర్టు జడ్జికి స్వాగతం పలికిన ఎస్పి





హైకోర్టు జడ్జి శ్రీనివాస రెడ్డికి స్వాగతం పలుకుతున్న జిల్లా ఎస్పి వి.రత్న, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్ర హైకోర్టు జస్టిస్ శ్రీనివాస రెడ్డికి శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి వి.రత్న, జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్‌లు స్వాగతం పలికారు. అనంతపురంలోజరిగిన ఓ కార్యక్రమంలో ఆ జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌తో పాటు జిల్లా ఎస్‌పి, సంయుక్త కలెక్టర్లు జడ్జిను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ కానివ్వకుండా కాపడుకుంటాం..

## - అక్టోబర్ 1న విద్యార్థి, యువజన సంఘాలు, అక్టోబర్ 2న కార్మిక సంఘాలు, అక్టోబర్ 3న రైతు సంఘాలు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు





రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటియుసి నేత రాజారెడ్డి, సిఐటియు నేత నాగేంద్ర కుమార్

**అనంతపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో**

విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలని ఎఐటియుసి జిల్లాప్రధాన కార్యదర్శిరాజారెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిమల్లికార్జున, సిఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర ఇశ నాగేంద్రకుమార్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర ఇశ నాగరాజులు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కుప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని శనివారం స్థానిక జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్ అధ్యక్షతన కార్మిక, రైతు, విద్యార్థి, యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కుమ్మక్కై ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడానికి వేగవంతం చేసిందన్నారు. 32 మంది ప్రాణత్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను బిజెపి ప్రభుత్వం అడ్డదారిలో చేస్తున్న ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలన్నారు. ఉక్కు పరిశ్రమను నష్టాలలోకి నెట్టడానికి ఉత్పత్తి సామర్థ్యం తగ్గించి మరింత నష్టాల్లోకి నెట్టివేస్తున్నారన్నారు. కార్పోరేట్‌కంపెనీలకు ఉక్కు పరిశ్రమను దారాదత్తం చేస్తూ వేలాది మంది కార్మికులను రోడ్డుపాలు చేయడమే బిజెపి లక్ష్యమన్నారు. ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించి పోరాటాలతో సాధించుకున్న పరిశ్రమను కాపాడుకోవాలన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సాయిల్)లో విలీనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచనలో ఉందని ప్రచారం చేస్తూ ఇంకో వైపు 4290 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం కానివ్వమని జెప్పిన టిడిపి, జనసేన ఎన్‌డిఎ కూటమి పార్టీలు వారి మాట నిలబెట్టుకోవాలన్నారు. దీనికి నిరసనగా అక్టోబర్ 1న విద్యార్థి, యువజన సంఘాలు, అక్టోబర్ 2న కార్మిక సంఘాలు, అక్టోబర్ 3న రైతు సంఘాలు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ రెప్స్ రాష్ట్ర నాయకులు రాజమోహన్, ఎఐటియుసి నగర అధ్యక్షులు చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు నాగమణి, రాజు, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు హనుమంతు, కుళ్లాయిస్వామి, ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర ఇశ నరేష్, ఎఐఎస్‌ఎ రాష్ట్ర అధ్యక్షురాలు వేమన, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శంకర్, వీరేంద్ర, పట్టణ పేదల సంఘంఅధ్యక్షులు వీరనారప్ప, రైతు కూలీ సంఘం కృషి తదితరులు పాల్గొన్నారు. విశాఖ ఉక్కు పో రాట సమన్వయ సమితి జిల్లా కమిటీ ఎన్నిక కన్వీనర్ రాజారెడ్డి (ఎఐటియుసి), కో కన్వీనర్లు నాగేంద్రకుమార్ (సిఐటియు), ఏసురత్నం (ఐఎఫ్‌టియు), సభ్యులు మల్లికార్జున (రైతు సంఘం), చంద్రశేఖర్‌రెడ్డి (రైతు సంఘం), నాగరాజు (ఎఐకెఎంఎస్), రాజేష్‌గౌడ్(ఎఐటియుసి), వెంకటనారాయణ (సిఐటియు), సురేష్(ఐఎఫ్‌యు), చంద్రశేఖర్ (ఎఐఎఫ్‌యు), శేఖర్ (ఎఐయుటిసి), కుళ్లాయిస్వామి (ఎఐఎస్‌ఎఫ్), పరమేష్ (ఎస్‌ఎఫ్‌ఐ), నరేష్(ఎన్‌ఎస్‌యుఐ), వీరేంద్ర(పిడిఎస్‌యు), సంతోష్ (ఎఐవైఎఫ్), బాలకృష్ణ (డియూనియన్), కృష్ణా (రైతు

# అక్టోబర్ ౦5లోపు అసైన్డ్ ల్యాండ్స్ ఫ్రీహోల్డ్ పరిశీలన

## - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్నజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**పుట్టపర్తి, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లాలోని కొన్ని వేల ఎకరాల భూమికి సంబంధించి అసైన్డ్ ల్యాండ్స్ ఫ్రీహోల్డ్ ప్రక్రియను అక్టోబర్ 5వ తేదిలోపు పూర్తి చేసి రిపోర్టులను అందించడంజరుగుతుందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ వివరించారు. శనివారం విజయవాడ సిసిఎల్ఎ కార్యాలయం నంఉడి ఫ్రీహోల్డ్ చేయబడిన, రిజిస్టర్ చేయడిన భూములపై సమగ్ర వివరణాత్మక విచారణ, రెవెన్యూ భూముల శాఖ 22–ఎ నుండి ఫ్రీహోల్డ్/తొలగించబడిన భూముల రీ వెరిఫికేషన్ ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ జి.జయలక్ష్మివీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక కోర్టు హాలు నుండి జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఆర్‌డిఓలు పుట్టపర్తి భాగ్యరేఖ, ధర్మవరం వెంకట శివ సాయిరెడ్డిలతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఫ్రీ హోల్డ్ అయి ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొన్ని ఎకరాల భూమికి సంబంధించి పున ః పరిశీలన చేసి రిపోర్టులను అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ ప్రక్రియలను సకాలంలో పూర్తీచేస్తామన్నారు.

# నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన మంత్రి



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

ఎన్డీయే కార్యాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి నియోజక వర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించడం, తదనుగుణంగా చర్యలు తీసుకోవడం ప్రధానంగా చర్చకు వచ్చిన అంశాలుగా పేర్కొన్నారు. మంత్రి మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా కోసం సక్రియమైన ప్రణాళికలు రూపొందించడం అత్యంత అవసరం అని పేర్కొన్నారు. అలాగే పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను చురుగ్గా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అంతేకాక, ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసులు, ఇతర సంబంధిత విభాగాలతో సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. పట్టణ ఆదాయ వనరుల పెంపుపై దృష్టి సారించాలి, ఇది అభివృద్ధికి ఎంతో సహాయపడుతుంది అని ఆయన అన్నారు. ఈ సమావేశం ద్వారా, మంత్రి అభివృద్ధి పనుల సులభత కోసం కొత్త మార్గదర్శకాలు అందించాలని ఆశించారు. పట్టణ ప్రజల జీవనశైలి మెరుగు పరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం అభినందనీయం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉద్యోగులు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం చాలా సంతోషమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో గుంతకల్లు రెవెన్యూ డివిజన్ నుండి 770 మంది రెడ్‌క్రాస్ సభ్యులుగా చేరడం జరగగా రెడ్ క్రాస్ సభ్యత్వంకు సంబంధించి సభ్యత్వ రశీదులు సభ్యత్వ రుసుము 1,85,900 రూపాయలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా రెడ్ క్రాస్ ప్రతినిధులకు గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న గంతకల్లు ఆర్డీఓను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సెక్రటరీ మోహన్‌కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు విషయంలో అసత్యప్రచారాలు మానుకోవాలి

## - ఎంఎల్‌సి శివరామిరెడ్డి



పూజలకు హాజరైన వైసిపి నాయకులు

**గుంతకల్లు, సెప్టెంబ్బర్ 28 ప్రభాతవార్త**

తిరుమల లడ్డు విషయంలో చంద్రబాబు చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని ఎంఎల్‌సి శివరామిరెడ్డి అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు శనివారం వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 101 టెంకాయలు కొటినప్రక్షాళన చేశారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది హిందువులు పవిత్రంగా భావించే శ్రీవెంకటేశ్వరస్వామిని అప్రతిష్టపాలు చేసే విధంగా టిడిపి నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా వారి చర్యలు వున్నాయన్నారు. ఏనాడు కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హిందూ దేవాలయాలకు వ్యతికంగా ప్రవర్తించలేదని గుర్తుచేశారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపర్‌చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్‌చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, పట్టణాధ్యక్షులు సుంకప్ప, ముస్లిం మైనార్టీ నాయకులు లంబుఖాజా, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో అసైన్‌ల్యాండ్ ప్రీ హోల్డ్ పరిశీలన ప్రక్రియను పూర్తి చేస్తాం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

విజయవాడ సిసిఎల్ఎ కార్యాలయం నుండి శనివారం ఫ్రీహోల్డ్ చేయబడిన, రిజిస్టర్ చేయబడిన భూములపై సమగ్ర విరణ్మాతక విచారణ, రెవెన్యూ శాఖ–22ఎ నుండి ఫ్రీహోల్డ్/తొలగించబడిన భూముల రీ–వెరిఫికేషన్ ప్రక్రియ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ జి.జయలక్ష్మి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతపురం నగరంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, డిటి ప్రభంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23,399.10 ఎకరాల భూమికి సంబంధించి అక్టోబర్ 5వతేదీలోపు అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హోల్డ్ పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి సంబంధించిన రిపోర్టులనుఅందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఫ్రీ హోల్డ్ అయి ల్యాండ్ రిజిస్ట్రేషన్ జరిగిన 99,679 ఎకరాల భూమికి సంబంధించి పునఃపరిశీలన ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి 1వతేదీలోపు రిపోర్టులను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పునఃపరిశీలన ప్రక్రియను సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు.

# విద్యార్థులు ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలి

## - జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు




సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి సుదర్శన్‌రావు

**అనంతపురంసిటీ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

విద్యార్థులు తమ చదువులను ఉద్యోగంకోసం కాకుండా ఉద్యోగాలను అందించే స్థాయికి ఎదగాలని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు సూచించారు. జెఎన్‌టియుఏ ఇంజినీరింగ్ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఇన్‌చార్జ్ విసి సుదర్శన్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూనియర్లు, సీనియర్లు అనే తారతమ్యం లేకుండా విద్యార్థులంతా కలిసి మెలసి చదువుకోవాలని సూచించారు. జేఎన్‌టియుఏ అనంతపురం 78సంవత్సరాల చరిత్ర కలిగిఉందని, అలాంటి కళాశాలలో మీరంతా చదవడం ఎంతో అదృష్టమన్నారు. విద్యార్థులు సరికొత్త టెక్నాలజీపై అవగామణ పెంచుకోవాలని సూచించారు. జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థుల న ఉంచి సలహాలు సూచనలు స్వీకరిస్తూ విద్యా పురోగతిని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుఏ ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వసుంధరలతోపాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# గోరంట్లలో రౌడీషీటర్ కత్తితో హల్చల్

## - సాహసోపేతంగా వ్యవహరించిన గోరంట్ల సిఐ శేఖర్ టీం

**గోరంట్ల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**





గోరంట్ల పట్టణంలోని పులేరు రోడ్డులో నివాసం వుండే మారెప్ప అనే వ్యక్తి శనివారం సాయంత్రం కత్తితో హల్చల్ చేసిన సంఘటన ఒక్కసారిగా ఆ ప్రాంతంలో భయాందోళనకు గురిచేసింది. మారెప్ప భార్యాభర్తలు ఇరువురు బేల్దారి పనికి వెళ్లేవారని అయితే శనివారం సాయంత్రం ఇంటి వద్ద జరిగిన చిన్నపాటి గొడవతో ఒక్కసారిగా కత్తి తీసుకుని రోడ్డుపైకి వచ్చి అందరిని భయభ్రాంతులకు గురిచేసిన సంఘటన చోటు చేసుకుంది. దీంతో స్థానికులు 100 కు కాల్ చేయడంతో స్థానిక సిఐ శేఖర్ సిబ్బందితో అక్కడికి చేరుకుని అతన్ని అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. పోలీసుస్టేషన్‌లో గంటసేపుపైగా కత్తి చేతపట్టుకుని పోలీసులనుసైతం బెదిరించడంతో అందరిని ఉత్కంఠతను రేకెత్తించింది. ఆఖరికి పోలీసులు చుట్టుముట్టి అతి చాకచక్యంగా ఆ కత్తిని లాక్కున్ని అతన్ని అందుపులోకి తీసుకున్నారు. పోలీసులు చూపిన చాకచక్యం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని పలువురు అభిప్రాయపడ్డారు. కత్తితో హాల్‌చల్ చేసిన మారెప్ప ఇది వరకే రౌడీషీటర్ గాను 7 కేసుల్లో నిందితునిగా వున్నట్లు సమాచారం. నిందితుడు ఎందుకిలా చేశాడో అనే సంఘటన విషయాలు పోలీసుల విచారణలో తెలియాల్సి వుంది.

# అర్హులందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహాలు మంజూరు

**దర్మవరం రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**



గృహాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

దేశంలో 22 లక్షల మందికి ప్రదానమంత్రి ఆవాస్ యోజన పథకంకింద గృహాలు మంజూరు చేసి సుమారు 98 వేల కోట్లు కేంద్రప్రభుత్వం ఖర్చు చేపడుతున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం ధర్మవరం మండలం పరిధిలోని తుంపర్తి గ్రామంలో మన ఇల్లు–మన గౌరవం అనే కార్యక్రమంపై లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఆ క్రమంలో భాగంగానే ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశ వ్యాప్తంగా సంవత్సరానికి 22 లక్షల మందికి గృహ నిర్మాణంలో మంజూరు చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఇందుకు సుమారు 98 వేలకోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా 32వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు మిగిలిన 40 శాతం రాష్ట్రం నిధులు ఖర్చు పెట్టాలని తెలిపారు. ఒక్కొక్క లబ్దిదారునికి సుమారు 1,80,000 ఇంటి నిర్మాణం కొరకు రూపాయలతో అందజేయడం జరిగింది. ప్రస్తుతం నిధులు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల వేల కోట్లు అప్పు ఉన్నదని అయినప్పటికీ సంక్షేమం ఒకవైపు అభివృద్ధి ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషిచేస్తున్నాడని ప్రధాన సమస్యలు అధిగమించి పేదల జీవితాలు వెలుగు నింపడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగుల ద్వారా నిష్పక్షపాతంగా వృద్దాప్య పింఛన్లు పంపిణీ చేయుచున్నామని తెలిపాపరు. ఈక ఆలనీకి త్వరలో చౌకధాన్యపు డిపోను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆదినారాయణ, జింక రామాంజినేయులు, డోలా రాజారెడ్డి, చిట్టీబాబు, హౌసింగ్ పిడి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైందవ సాంప్రదాయాలను తుంగలోకి తొక్కిన జగన్

## - మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**కొత్తచెరువు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ఎంతో పవిత్రమైన తిరుమల తిరుపతిదేవ స్థానంలో శ్రీవెంకటేశ్వరస్వామి వద్ద ఎలాంటి హిందూ సంస్కృతి, సాంప్రదాయాలనుపాటించకుండా స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి హైందవ సాంప్రదాయాలను తుంగలోకి తొక్కాడని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మండిపడ్డారు. శనివారం మండల కేంద్రమైన కొత్తచెరువులో బిసి కాలనీలో 16 లక్షలతో మంజూరైన డ్రైనేజీ కాలువ నిర్మాణ పనలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఏ ముఖ్యమంత్రి అయినా నిబంధనల మేరకు సతీసమేతంగా పట్టువస్త్రాలు సమర్పించాల్సి ఉందని, జగన్ అన్యమతస్తుడు కావడం వల్ల ఎలాంటి డిక్లరేషన్ ఇవ్వకుండా కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించారన్నారు. ఆ వెంకటేశ్వర స్వామే జగన్‌కు తగిన బుద్ధిచెబుతాడన్నారు. ఇప్పటికైనా జగన్ తన తప్పు తెలుసుకొని డిక్లరేషన్ ఇచ్చిన పిదపే స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. అంతకు మునుపు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కొత్తచెరువు మండలానికి రూ.3.29 కోట్లు అభివృద్ధి పనులకై మూడు నెలల్లోనే తీసుకువచ్చామని, త్వరలోనే కొత్తచెరువులోని 58 లక్షల వ్యయంతో అన్నక్యాంటీన్‌ను ప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రతి మండలానికి 3 కోట్ల నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువ నిరా ్మణ పనులు, పింఛన్లు, ఎన్‌టిఆర్ గృహాలుమంజూరుచేసి ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నట్లు తెలియజేశారు. ఎన్నికలకు ముందు తెలుగు దేశంపార్టీ ఇచ్చినహామీని దశలవారీగా అమలుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపిమండల కన్వీనర్లు శ్రీనివాసులు, రామకృష్ణ, సాలక్కగారిని శ్రీనివసాఉలు, మాజీసర్పంచ్‌లు మాణ్యిం బాబ, శివప్రసాద్, టిడిపి,జనసేన,బిజెపినాయకులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటికలను సాకారం చేస్తాం..

## - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

పేదల సొంతింటి కలను సాకారం చేస్తామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కదిరి మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్లు 96, 97, 86, 98 లే ఔట్‌లో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. ఎన్టీఆర్ నగర్ కాలనీలో మొత్తం 4,404 ఇల్లు మంజూరుకావడం జరిగిందన్నారు. ఇందులో వివిధ దశల్లో నిర్మాణాలు ఉన్నాయని, ఇంకా 954 మంది లబ్దిదారులు కనీసం ఎలాంటి పనులు చేపట్టలేదన్నారు. వీరికి సంబంధించి కొందరు అనర్హులు రాజకీయ నాయకులు ఉన్నారని, ఈ 954 మందికి మున్సిపల్, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. అప్పటికీ స్పందించకపోతే పట్టాలను కూడా రద్దు చేయాలని సూచించారు. గత ప్రభుత్వం ఇచ్చిన మొత్తం అమౌంట్‌చాలక పోవడం, లబ్దిదారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే లబ్దిదారులకు ఇసుక డంప్ ఏర్పాటుకై కృషి చేస్తామన్నారు. వచ్చే మాసంలో ఇక్కడే మళ్లీ గృహ నిర్మాణ లబ్దిదారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని అధికారులకు సూచించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పేదలకు టిడ్కో గృహాలు మంజూరు అయ్యాయని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక డబ్బులు చెల్లించిన వారికి కాకుండా వేరే లబ్దిదారులను ఎంపిక చేసి డబ్బు కట్టినా వారికి అన్యాయం చేశారని, త్వరలోనే అటువంటి లబ్దిదారులకంతా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఒక్కరికీ పక్కా గృహం నిర్మించి ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వం, ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణకుమార్, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు రంగారెడ్డి, ఎంఎస్ ఫయాజ్, నాయకులు బావుద్దీన్‌లు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ తరహాలో కూటమి ప్రభుత్వ పాలన..!

## - శ్రీవారి ప్రసాదం విశిష్టతను దిగజార్చేలా సీయం చంద్రబాబు వ్యవహరించారు
## - ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి
## - పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు

**ఉరవకొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**



లక్ష్మీనరసింహస్వామికు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు

ప్రపంచంలోనే గొప్ప సెక్యూలర్ దేశమైన భారతదేశంలో కేవలం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే కూటమి ప్రభుత్వం పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ తరహాలో పాలన సాగిస్తోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. తిరుమల వెంకటేశ్వరస్వామి లడ్డు మహా ప్రసాదం విషయంలో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయాలని కోరుతూ ఆలయాల్లో పూజలు నిర్వహించాలన్న మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేయించారు. స్థానిక తూర్పు గోపురం వద్ద నుండి స్వామివారికి పట్టువస్త్రాలు, పూజా సామాగ్రితో ప్రధానాలయం చేరుకొని ఆలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించిన అనంతరం పూజలు నిర్వహించి గోవిందా..చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు స్వామిఅంటూ నినదించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ తిరుమల మహా ప్రసాదం విశిష్టతను దెబ్బతీసేలా చంద్రబాబు మహాపచారం చేసి చివరికి తానే తప్పుడు ప్రచారం చేశానని గ్రహించి డిక్లరేషన్ పేరుతో రాద్ధాంతం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మతాన్ని రాజకీయాలకు ఉపయోగించుకోవడానికి కూటమి నేతలు పోటీ పడుతున్నారని విమర్శించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో అక్కడి ప్రభుత్వం అయోధ్య రామాలయం విశిష్టత, ప్రతిష్ట రోజు రోజుకూ పెరిగేలా కృషి చేస్తుంటే రాష్ట్రంలో మాత్రం వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట దిగజార్చేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఇది మహా పాపమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎన్.నరసింహులు, పెన్నహోబిళం దేవస్థానం మాజీ చైర్మెన్ ఎం.అశోక్‌కుమార్, నాయకులు ఏ.సి.ఎర్రిస్వామి, బోయ సుంకన్న, మూలగిరిపల్లి ఓబన్న, కె.గోవిందు, మీనుగ లలిత, సిద్దార్థ, శ్రీరాములు, ఈడిగ ప్రసాద్, బి.ఆసీఫ్, వడ్డే ఆంజినేయులు, ఎం.బసవరాజు, జి.ఓబుళమ్మ, రేణుక, శర్మస్, బైరెడ్డి రామచంద్రరెడ్డి, సి.పి.వీరన్న, కమ్మటి రామాంజినేయులు, చిన్నముష్టూరు బాబు, రాకెట్ల నాగరాజు, వసంతమ్మ, ఆమిద్యాల రాజేష్, రాయంపల్లి ఎర్రిస్వామిరెడ్డి, మారేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.